## విద్యార్థులకు సెమిస్టర్ 2 పుస్తకాలు పంపిణీ



**విశాఖ తూర్పు,పెన్ పవర్, నవంబరు 03**:జీవిఎంసీ జోన్ 2 పరిధి13వ వార్డు శ్రీకృష్ణాపురం మండల పరిషత్ పాఠశాలలో వార్డ్ కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ, కూటమి నాయకులు చేతుల మీదుగా 40 మంది పాఠశాల విద్యార్థులకు సెమిస్టర్ 2 పుస్తకాలు పంపిణీ చేసారు.
ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ ముత్యాలరావు సచివాలయం సెక్రటరీలు స్కూల్ కమిటీ చైర్మన్ విజయలక్ష్మి.మహిళా అధ్యక్షురాలు మజ్జిరమణి
స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు జక్కన్న.శ్రీను రమణమూర్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న సీపీ

* సనాతన ధర్మ పీఠం సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో విశిష్టంగా నిర్వహణ





**గోపాలపట్నం, పెన్ పవర్, నవంబర్ 3 :**
విశాఖపట్నం నగరంలోని అడవివరం జంక్షన్ సమీపంలో శ్రీ కామాక్షి ఏకాంబరేశ్వర సనాతన ధర్మ పీఠం సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి జయంతి ఉత్సవాలు భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ శంకబ్రతా బగ్చి ప్రత్యేకంగా హాజరై, స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఉత్సవ ప్రాంగణానికి చేరుకున్న సీపీకి ట్రస్ట్ సభ్యులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆయన, భక్తుల మధ్య సత్సంగంలో పాల్గొని స్వామివారి బోధనలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.
సీపీ శంకబ్రతా బగ్చి మాట్లాడుతూ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి తెలుగు ప్రజల ఆధ్యాత్మిక చరిత్రలో అజరామరమైన వ్యక్తిత్వం. ఆయన చేసిన భవిష్యవాణీలు, ప్రజలలో నైతిక విలువలు పెంపొందించే బోధనలు నేటికీ ప్రేరణనిస్తున్నాయి," అని అన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు, నిర్వాహకులు మాట్లాడుతూ, సీపీ గారి రాకతో ఉత్సవానికి విశిష్టత చేకూరిందని తెలిపారు. జయంతి ఉత్సవాల సందర్భంగా వేదపారాయణాలు, అన్నదానం, సత్సంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు. పోలీసు అధికారులు, ట్రస్ట్ సభ్యులు, పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని స్థానిక పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పెందుర్తిలో వ్యక్తి అదృశ్యం- ఆచూకీ కోసం పోలీసులు గాలింపు



**పెందుర్తి, పెన్ పవర్, నవంబర్ 03 :** స్థానిక పెందుర్తి మండలం బంటా కాలనీకి చెందిన శిష్టి రమణ (37) మూడు రోజులుగా అదృశ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. ఈరోజు ఆయన భార్య శిష్టి దేవి పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేశారు. ఫిర్యాదు ప్రకారం, అక్టోబర్ 31న ఉదయం సుమారు 8 గంటల సమయంలో కూలీ పనికి వెళ్తానని చెప్పి ఇంటి నుండి బయలుదేరిన శిష్టి రమణ ఇంతవరకు తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు అన్ని చోట్ల వెతికినా ఆయన ఆచూకీ లభించలేదు. ఇంటి నుండి వెళ్లినప్పుడు పసుపు రంగు టీ-షర్ట్, నీలం రంగు ప్యాంట్ ధరించి ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ శిష్టి రమణ గురించి ఎవరికైనా సమాచారం గాని, ఆచూకీ గాని తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించవలసిన ఫోన్ నెంబర్లు : పెందుర్తి పోలీస్ స్టేషన్: 96767 97314, ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్: 94407 96039

# శ్రీ సాంబమూర్తి శూలాల మహోత్సవం





* శాంతియుత నిర్వహణకు పటిష్ట బందోబస్తు
* జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పర్యవేక్షణలో పోలీసులు సన్నద్ధం

**అనకాపల్లి, పెన్ పవర్, నవంబర్ 3 :** మునగపాక మండలంలోని ప్రసిద్ధ శ్రీ సాంబమూర్తి స్వామివారి శూలాల మహోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు శాఖ భద్రతా ఏర్పాట్లను విస్తృతంగా చేపట్టింది. ఈ మహోత్సవం భక్తి పరవశంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా జరగేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పటిష్ట బందోబస్తు అమలు చేస్తున్నట్లు అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. జిల్లా ఎస్పీ స్వయంగా మునగపాక ప్రాంతాన్ని సందర్శించి, శ్రీ సాంబమూర్తి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశమై ఏర్పాట్లను సమీక్షించారు. భక్తుల రాకపోకలు సాఫీగా సాగేందుకు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, పార్కింగ్ సౌకర్యాలు, తాగునీరు, వైద్య సదుపాయాలు వంటి అంశాలపై పోలీసు శాఖ సమగ్ర ప్రణాళిక రూపొందించింది.
పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్, ఎలమంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు, మునగపాక ఎస్సై ప్రసాదరావు ఆధ్వర్యంలో పోలీసులు రంగంలోకి దిగారు. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో, ప్రధాన రహదారుల వద్ద ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక సిబ్బందిని నియమించారు. ఈ సందర్భంగా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ శూలాల ప్రదర్శన సందర్భంగా పలు ప్రాంతాల నుంచి వేలాది భక్తులు విచ్చేస్తారు. వారందరికీ భద్రతతో పాటు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నాం. పోలీసులు అప్రమత్తంగా ఉండాలి, భక్తులు కూడా సహకరించాలని తెలిపారు.
ఈ మహోత్సవం సందర్భంగా సీసీ కెమెరాల పర్యవేక్షణతో పాటు, పహారా బృందాలు, మహిళా పోలీసు సిబ్బంది, ట్రాఫిక్ విభాగం సమన్వయంతో 24 గంటల భద్రతా చర్యలు కొనసాగనున్నాయి. జిల్లా పోలీసు కార్యాలయం విడుదల చేసిన ప్రకటన ప్రకారం, భక్తులు శాంతియుతంగా ఉత్సవాన్ని ఆస్వాదించాలని, ఎటువంటి రద్దీ లేదా అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా పోలీసు సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## అనకాపల్లిలో ప్రజా ఫిర్యాదుల వేదికలో 82 ఫిర్యాదులు స్వీకరణ

త్వరిత పరిష్కారానికి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలు





**అనకాపల్లి, పెన్ పవర్, నవంబర్ 03 :** స్థానిక అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మొత్తం 82 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టడం లక్ష్యంగా పోలీసులు ముందుకు వస్తున్నారు.
ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల్లో భూ తగాదాలు 24, కుటుంబ కలహాలు 4, మోసాలకు సంబంధించినవి 5, మరియు ఇతర విభాగాలకు చెందినవి 49 ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఎస్పీ ఫిర్యాదుల స్వీకరణ అనంతరం సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలను నిర్ధారించగానే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఏడు రోజులలోపు విచారణ పూర్తి చేసి, తగిన పరిష్కారం చూపాలి. చేపట్టిన చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలని ఆయన సూచించారు. జిల్లా ఎస్పీ ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. "ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యం. అనకాపల్లి జిల్లా పోలీసులు ప్రజా సమస్యలను న్యాయపరంగా, పారదర్శకంగా పరిష్కరించడంలో కట్టుబాటుతో పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజా ఫిర్యాదుల వేదిక ద్వారా ప్రజలు నేరుగా పోలీస్ అధికారులను కలుసుకొని తమ సమస్యలను తెలియజేయవచ్చు. ఈ విధానంతో సమస్యలు తక్షణం గుర్తించి, పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకునే అవకాశం లభిస్తోంది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్. మోహన రావు, ఎస్సై వెంకన్న, మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 8 కిలోల గంజాయి పట్టివేత....



* నలుగురు వ్యక్తులతో పాటు 4 మొబైల్ ఫోన్లో స్వాధీనం...
* ఎస్సై వై.తారకేశ్వరరావు

**నాతవరం,పెన్ పవర్ (నవంబర్ 03):** గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్నారన్న సమాచారం మేరకు సోమవారం మండలంలో గల చమ్మచింత జంక్షన్ వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో భాగంగా నలుగురు వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి 40 వేల రూపాయలు విలువచేసే సుమారు 8 కేజీల గంజాయి తో పాటు 4 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నమని ఎస్సై వై తారకేశ్వరరావు తెలిపారు. వివరాలకు వెళితే తమిళనాడు రాష్ట్రానికి చెందిన డి .దీపక్ బాబు (24), ఆర్ గౌతమ్ (44), ఏ హరీష్ (22),తుని మండలం, రేఖ వాణి పాలెం గ్రామానికి చెందిన తుమ్మ అప్పారావు (60) అనే నలుగురు దారకొండ ప్రాంతం నుండి గంజాయి తీసుకొని తుని రైల్వే స్టేషన్ ద్వారా తమిళనాడు రాష్ట్రానికి రవాణా చేయడానికి సిద్ధపడగా పట్టుకోవడం జరిగిందని అన్నారు. వారిపై గంజాయి అక్రమ రవాణా కేసు నమోదు చేసి నర్సీపట్నం కోర్టులో రిమాండ్ కు పంపడం జరిగిందని ఎస్సై తెలియజేశారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం





**కూర్మన్నపాలెం : పెన్ పవర్, నవంబర్ 03**
వైస్సార్సీపీ 87 వార్డు అధ్యక్షుడు
బొడ్డ గోవింద్
ఆధ్వర్యంలో పీఎస్ నెంబర్ 88లోగల సిద్దార్థ నగరలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. గాజువాక వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటికి వెళ్లి సంతకాల సేకరణ చేశారు. వార్డ్ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పాల్గొని ఈ కార్యక్రమానికి వారు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా వైసిపి 17 మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపట్టారు ప్రభుత్వ ఉన్న ఐదు సంవత్సరాల్లో 7 కాలేజీలు పూర్తయ్యాయి మిగతా కూడా చివర విడతలో ఉన్నాయని వాటిని కూటమి ప్రభుత్వం 17 కాలేజీలను ప్రైవేటు ప్రైవేటీపరం వాటి వల్ల పేద విద్యార్థులు చాలా ఇబ్బందులు పడతారని దానికి వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరించి గవర్నర్ కి సమర్పించాలని దాన్లో భాగంగా ఈరోజు అ 87వ వార్డు లో కోటి సంతకాలు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నవారు 87వార్డు వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బొడ్డ గోవింద్,
గాజువాక బీసీ సెల్ అధ్యక్షుడు
చిత్రాడ వెంకటరమణ,ముద్దపు. %వా%దాముదరరావు,దుగ్గపు. దానప్పలు,బొడ్డ. వెంకటసురి,దరికి. రవి,జల్లి. బాబ్జి, జె. యన్. మూర్తి, జి. డేనియల్,యల్. ఐ. సి. నాయుడు,మార్పు. గోవింద్,
తదితరులు పాల్గొన్నారు.

